క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో గాయాలు

పెన్‌పహాడ్ : సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తిని ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొట్టడంతో తీవ్రగాయాలైన ఘటన మండల పరిధిలోని మాచారం గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెన్‌పహాడ్ మండల కేంద్రానికి చెందిన కొప్పు మారయ్య మాచారం గ్రామపంచాయతీ పరిధిలోని అనిరెడ్డిగూడెం శివారులో మామిడి తోటలో పనిచేసి సైకిల్‌పై ఇంటికి తిరిగి వెళ్తున్నాడు. అదే సమయంలో మండల కేంద్రం నుంచి అనిరెడ్డిగూడెం వైపు బైక్‌పై వస్తున్న వ్యక్తి మాచారం గ్రామ పరిధిలో మారయ్యను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మారయ్యను స్థానికులు చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడ ఎవరూ అందుబాటులో లేకపోవడంతో కుటుంబ సభ్యులు సూర్యాపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. దీనిపై మండల వైద్యాధికారి స్రవంతిని వివరణ కోరగా.. పీహెచ్‌సీలో సిబ్బంది కొరత ఉండటంతో రాత్రి 8గంటల వరకే వైద్య సేవలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

అనాథాశ్రమంలో అన్నదానం

చివ్వెంల : సూర్యాపేట పట్టణానికి చెందిన అనంతుల జనార్దన్ వర్ధంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని ఆలేటి అటం వరల్డ్ అనాథాశ్రమంలో గురువారం కుటుంబ సభ్యుల సహకారంతో సుధాకర్ విజన్ క్లబ్, వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా వంటసామగ్రి, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రీడాపోటీలు


నెమ్మికల్‌లో క్రీడాకారులతో వేమన్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్

ఆత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా జీజేఆర్ కప్ క్రీడాపోటీలను గురువారం నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కుమారుడు వేమన్‌రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్‌లు ఆయా గ్రామాల్లో పర్యటించి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తూడి నరసింహారావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి నివాళి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శ్రీరాముల నర్సయ్య అలియాస్ భావనరుషి గురువారం గుండెపోటుతో మృతి చెందారు. దీంతో మృతుడి భౌతిక కాయానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, టీపీసీసీ సభ్యుడు గుడిపాటి నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్ నివాళులర్పించారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మేకల రాంబాబు, రమావత్ రమేష్, వజ్జె లింగయ్య, కందెర్ల బ్రహ్మచారి, రాజు, కారింగుల సోమయ్య, రమావత్ లాలు, కాంచాని అంజయ్య, ముడావత్ రాముల తదితరులు ఉన్నారు.

శ్రీలక్ష్మీనర్సింహస్వామి కల్యాణం


కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

చివ్వెంల : ఉండ్రుగొండ గిరిదుర్గంలో వెలిసిన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో గురువారం స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రతి నెలా స్వాతి నక్షత్రం పురస్కరించుకుని జరిపే కల్యాణ వేడుకల్లో భాగంగా, గురువారం తొలిఏకాదశి రోజున కల్యాణం జరిపినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. వేడుకల్లో వేదపండితులు శ్రీమాన అరవిందాచార్యులు, శ్రీమాన్‌క్రిష్టమాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో జోష్


తిరుమలగిరిలో నిర్వహించిన ర్యాలీలో మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్


కార్యకర్తలు అందించిన ఖడ్గంతో మంత్రులు, ఎమ్మెల్యే

తిరుమలగిరి : తిరుమలగిరిలో గురువారం జరిగిన తుంగతుర్తి ప్రగతి నివేదన సభ సక్సెస్ కావడంతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్ నెలకొంది. సభకు నియోజకవర్గంలోని 9 మండలాల నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చాయి. సభ అంచనాలకు మించి 30 వేల మంది వరకు జనం రావడంతో సభా స్థలి కాకుండా స్థానిక తెలంగాణ చౌరస్తా నుంచి రోడ్డుకు ఇరువైపులా భారీగా జనం నిల్చొనే ఉన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తిరుమలగిరిలో వివిధ అభివద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి సభా స్థలి వరకు వేలాది మందితో ర్యాలీగా తరలివచ్చారు. ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ బీఆర్‌ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. సభకు హాజరైన మంత్రి స్టేజి మీద కలియ తిరుగుతూ అభివాదం చేయడంతో పార్టీ శ్రేణులు కేరింతలు కొట్టారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో తీసుకుపోతున్న ఎమ్మెల్యే కిషోర్‌ను కేటీఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు, మార్కెట్ చైర్మన్లు కొమ్మినేని స్రవంతి, సురేందర్ నాయక్, కొణతం యాకూబ్‌రెడ్డి, ఎంపీపీలు స్నేహలత, రేణుక, మణి, కవిత, కళావతి, కల్పన, ఉపేంద్ర, జెడ్పీటీసీలు అంజలి, వీరప్రసాద్, శారద, జ్యోతి, దామోదరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, సోమేష్ గౌడ్, అంజయ్య, రమేష్, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్

ప్రగతి నివేదన సభ సైడ్‌లైట్స్

తిరుమలగిరి, అర్వపల్లి :

- సభ సాయంత్రం 6:11 గంటలకు ప్రారంభమై రాత్రి 7:05గంటలకు ముగిసింది.
- సభకు ముందు ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద సాయిచంద్ చిత్రపటానికి మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డిలు ఘనంగా నివాళులర్పించారు.
- సభలో కళాకారులు సాయిచంద్ ఫ్లెక్సీలతో రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా అనే పాటను ఆలపించగా సభలో ముందు కూర్చున్న శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మతో పాటు ప్రజలు కంటతడి పెట్టారు.
- సభలో ఎమ్మెల్యే సతీమణి కమల, ఇద్దరు కుమారులు ఆకర్షణగా నిలిచారు.
- కాంగ్రెస్ వైఖరిని విమర్శిస్తూ మంత్రి కేటీఆర్ సభలో కథను వినిపించారు.
- హ్యాట్రిక్ ఎమ్మెల్యే కిశోర్ అని కేటీఆర్ అనడంతో సభ ప్రాంగణం ఈలలు, కేరింతలతో మారుమోగింది.
- సభలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ అని అనడంతో సభ కేరింతలతో మారుమోగింది.
- సభ పూర్తికాగానే మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్యే కిశోర్ ఖడ్గం, గధను బహూకరించారు.
- చేతగాని దద్దమ్మ కాంగ్రెస్, బీజేపీ అంటూ మంత్రి కేటీఆర్ పలుమార్లు సభలో వ్యాఖ్యానించడం సభలోని ప్రజలను ఉత్తేజపరిచింది.
- మంత్రి కేటీఆర్ దేశానికే ఐటీ మంత్రిగా ప్రాచుర్యం పొందుతున్నారని జగదీష్‌రెడ్డి అన్నారు.
- మంత్రి కేటీఆర్ సభకు ర్యాలీగా వస్తుండగా తిరుమలగిరి ఎక్స్‌రోడ్డులో ఓ భవనంపై నిలబడి ఎస్‌ఎస్‌యూఐ నాయకులు ప్లకార్డులతో నిరసన తెలిపారు.

మురుగునీటిని తొలగించాలి


కందగట్లలో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

ఆత్మకూర్ (ఎస్) : వీధిలో నిలుస్తున్న మురుగు, వర్షపు నీటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని కందగట్ల గ్రామానికి చెందిన ప్రజలు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు మాట్లాడారు. సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడం, రోడ్డు లోతట్టుగా మారడంతో మురుగు, వర్షపు నీరు నిలుస్తుందన్నారు. వీధిలో నడిచే పరిస్థితి లేదని తెలిపారు. వర్షాకాలం కావడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. పాలకులు, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి వీధిని బాగు చేయాలని, లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శిగ శ్రీనివాస్, భూతం లింగయ్య, కోడూరు సైదులు, తండు కళమ్మ, ముద్ద విద్యాసాగర్‌రెడ్డి, మద్ది వెంకట్‌రెడ్డి, నర్సింగుల రమేష్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైట్లు వెలిగేలా చూడాలి

అర్వపల్లి : అర్వపల్లిలో రెండు జాతీయ రహదారులపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైట్లు వెలిగేలా హైవే అధికారులు చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా నాయకుడు మారపాక రాములు కోరారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. హైవేలపై అర్వపల్లిలో కొన్ని సెంట్రల్ లైట్లు వెలగడం లేదని చెప్పారు. లైట్లకు మరమ్మతు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

అఖిలపక్ష నాయకుల ముందస్తు అరెస్టు


మద్దిరాలలో అరెస్టయిన అఖిలపక్ష నాయకులు

తిరుమలగిరి : తిరుమలగిరిలో గురువారం జరిగిన తుంగతుర్తి ప్రగతి నివేదన బహిరంగ సభ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులను గురువారం స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్యను, ఆ పార్టీ నాయకులను హౌస్ అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందుకూరి సోమయ్య, కందుకూరి శ్రీను, కాంగ్రెస్ నాయకులు జమ్మిలాల్, భాస్కర్, కృష్ణ ఉన్నారు.

అర్వపల్లి : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జరిగే ప్రగతి నివేదన సభను అడ్డుకోకుండా మండలంలోని కాంగ్రెస్ నాయకులను పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, మేకల రాంబాబు, మామిడి రాజు, కామగాని మధు, నిమ్మల రవి తదితరులు ఉన్నారు.

తుంగతుర్తి : తిరుమలగిరిలో జరిగే ప్రగతి నివేదన సభను అడ్డుకోకుండా పోలీసులు గురువారం బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు, నరేష్ తదితరులు ఉన్నారు.

నాగారం : తిరుమలగిరిలో జరిగే మంత్రి కేటీఆర్ ప్రగతి నివేదన బహిరంగ సభను అడ్డుకుంటారనే సమాచారంతో పోలీసులు మండలంలో ఎమ్మార్పీఎస్, బీఎస్పీ నాయకులను గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో ఎమ్మార్పీఎస్ కార్యదర్శి బొజ్జసైదులు, బీఎస్పీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు తదితరులు ఉన్నారు.

నూతనకల్ : తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రగతి నివేదన సభను అడ్డుకుంటారనే సమాచారంతో కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పోలీసులు బీఆర్‌ఎస్ పార్టీ ఏజెంట్లుగా మారారని అన్నారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్ నాయకులు కళ్లెం కృష్ణారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, దేవిరెడ్డి నర్సిరెడ్డి, బండపల్లి సాగర్, జటంగి గణేష్, మొగుళ్ల వెంకన్న, కేశవచారి, మధుసూదన్‌రెడ్డి, రవి, వెంకటేష్ ఉన్నారు.

నిజాం పాలనను తలపిస్తున్న ప్రభుత్వ తీరు

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం తీరు నిజాం పాలనను తలపిస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, బీజేపీ మండల అధ్యక్షుడు భూతంసాగర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పాల్వాయి పరశురాములు అన్నారు. తిరుమలగిరిలో జరిగే ప్రగతి నివేదన సభను అడ్డుకుంటారనే ఉద్దేశంతో అఖిలపక్ష నాయకులను పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు జలగం అచ్చయ్యగౌడ్, వంగూరి రమేష్, మామునూరి ఉపేందర్, బొమ్మెర వెంకన్న, మద్దెల నరేష్, చామకూరి లింగయ్య, బాషబోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో మార్గదర్శకుడు వీవీ రామయ్య


రామయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి

భానుపురి : సమాజం కోసం తన జీవితాన్ని అంకితమిచ్చిన ఆదర్శనీయుడు వనమా వెంకట్రామయ్య అని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన స్పందన అవయవదాన సేవాసంస్థ వ్యవస్థాపకుడు వీవీ రామయ్య సంస్మరణ కార్యక్రమాన్ని గురువారం సూర్యాపేటలో నిర్వహించగా మంత్రి హాజరయ్యారు. వీవీ రామయ్య చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వెంకట్రామయ్య 62 ఏళ్ల పాటు ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసి వాటి అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. వారి సేవల ఫలితమే లయన్స్ కంటి ఆస్పత్రి, స్థానిక గ్రంథాలయాభివృద్ధి, మారుతి విద్యానికేతన్, జవహర్ బాల కేంద్రం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీవీ రామయ్య కుమారుడు వెంకటేశ్వర్లు గుప్తా, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, స్థానిక కౌన్సిలర్ తాహేర్‌పాషా, స్పందన అవయవదాన సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గుండా రమేష్, మిట్టకోళ్ల కోటయ్య, ఉపాధ్యక్షుడు విరిగి కోటేశ్వరి, ముక్క పురుషోత్తం, టంగుటూరి కోటయ్య, గాలి వెంకటయ్య, జవహర్ బాల కేంద్రం సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, హమీద్ ఖాన్, వీరు నాయుడు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో తొలి ఏకాదశి పూజలు


తిరుమలగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

భానుపురి : తొలి ఏకాదశి వేడుకలను సూర్యాపేట పట్టణ వ్యాప్తంగా గురువారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు దేవాలయాల్లో తెల్లవారుజాము నుంచే భక్తులు బారులుదీరారు. వేంకటేశ్వరస్వామి ఆలయం, వేణుగోపాలస్వామి ఆలయం, సాయిబాబా ఆలయం, రామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు సంతోషిమాత ఆలయంలోనూ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో మాజీ మంత్రి, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు నెల్లుట్ల లింగస్వామి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, డీసీసీ కార్యదర్శి అక్కేనపల్లి జానయ్య ఉన్నారు.

తిరుమలగిరి : తొలి ఏకాదశి పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే ఒక లక్ష నూట పదహార్లు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, రఘునందన్‌రెడ్డి, ఎం.పద్మారెడ్డి, రాము గౌడ్, సందీప్ నేత, లక్ష్మయ్య, నాని, బాబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : తొలి ఏకాదశి వేడుకలను మండలంలోని వివిధ ఆలయాల్లో గురువారం వైభవంగా నిర్వహించారు. అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అష్టోత్తర శత కళాభిషేకం, గోక్షీరాభిషేకం, విశేష సహస్రనామ అర్చన, భగవద్గీత పారాయణం, శ్రీనర్సింహ సహస్రనామ పారాయణం, విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించారు. వేడుకలకు సూర్యాపేట ఒకటవ అదనపు జిల్లా న్యాయమూర్తి కుష హాజరై ప్రత్యేక పూజలు జరిపారు. తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో, అర్వపల్లిలోని శ్రీ యోగా షిర్డీ సాయిబాబ మందిరంలో, జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో వేడుకలను జరిపారు. వేడుకల్లో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి, అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, ఆనంద్ దీక్షితులు, రామకృష్ణచక్రవర్తి, లక్ష్మణాచార్యులు, కృష్ణమాచార్యులు, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.


భానుపురి : వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్న ఆర్డీఆర్


అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

భక్తి, త్యాగానికి ప్రతిరూపం బక్రీద్


గాంధీనగర్‌లో ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి


నూతనకల్‌లో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

సూర్యాపేట రూరల్ : భక్తి, త్యాగం, కరుణలకు బక్రీద్ ప్రతి రూపమని, సమాజ హితాన్ని కోరుకునే పర్వదినమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అభివర్ణించారు. గురువారం పట్టణ పరిధిలో జనగామ క్రాస్‌రోడ్డులోని బాషానాయక్ తండా వద్ద ఈద్గాలో జరిగిన బక్రీద్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వై. వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ జీడి భిక్షం, కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, చకిలం రాజేశ్వర్ రావు, కక్కిరేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : త్యాగాలకు మారు పేరైన బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు గురువారం తిరుమలగిరి మండల పరిధిలో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకల్లో కోఆప్షన్ సభ్యుడు మౌలానా ఆజాద్, ముస్లింలు పాషా, ఖలీల్, సలీమ్, అబ్బాస్, మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : బక్రీద్ సందర్భంగా అర్వపల్లి, కుంచమర్తి, తిమ్మాపురం, కాసర్లపహాడ్ తదితర గ్రామాల్లో ముస్లింలు మజీద్‌లనందు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఆయా కార్యక్రమాల్లో నజీర్‌సాబ్, ఎంపీ రషీద్, జహంగీర్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ. హమీద్, ఎస్‌కే. మీరాహుస్సేన్, హబీబ్‌రెహమాన్, మైబెల్లి, మస్తాన్, యాకూబ్, మదార్‌సాబ్, పాష, అజీజ్, అమీనుద్దీన్, అలీ, నజీర్, లాలాహుస్సేన్, జమాల్, జానిపాష, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం బక్రీద్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో ఎండీ మునీర్ ఖాన్, ఎండీ రఫీ, ఎండీ జాఫర్, షేక్ సర్దార్, ఎండీ జాని ఆఫ్ ఖాన్, షేక్ అబ్బాసలీ, యూఖుబ్, నాగుల మీరా, ఖాసీం, సయ్యద్, మల్సూర్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ వేడుకలను గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లింలు భక్తి, శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా శాంతినగర్, నాగారంబంగ్లా, ఫణిగిరి, ఈటూరు తదితర గ్రామాల్లోని మసీదులలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేడుకల్లో మౌలాన మస్తాన్, షఫీ, యాకూబ్, నాగుల్ మీరా, ఎస్‌కె.వలీ, పాష, కమాల్, అక్బర్‌పాష, జానీ, హుస్సేన్, బడేసాబ్, సయ్యద్, ఫరీద్, పాష, సైదా, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండలంలో బక్రీద్ వేడుకలను గురువారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేడుకల్లో మౌలానా అబ్దుల్ అహాద్, ఎండీ జాన్, సయ్యద్ బాషా, ఆలీసాబ్, ఉస్మాన్, ఎస్‌కే.లాల్, అన్వర్, అమీర్, అటల్‌పీరా, ఆషిక్‌ఇలాహి పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మండల వ్యాప్తంగా బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈద్గాలకు వెళ్లి ప్రార్థనలు చేశారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లింలు గురువారం బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో మజీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ జహంగీర్, ఎండీ షకీల్, మహిమూద్, మీరాహుస్సేన్, అలీమోద్దీన్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బక్రీద్ వేడుకలను ముస్లింలు గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో షేక్ మదార్‌సాబ్, సయ్యద్, చాంద్, షరీపుద్దీన్, రఫీ, షాబుద్దీన్, హుస్సేన్, దాదేసాబ్, బందిసాబ్, ఉస్మాన్, నాగుల్‌మీరా పాల్గొన్నారు.


తిరుమలగిరి : వెలిశాలలో బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు


అర్వపల్లిలోని మసీదులో ప్రార్థనలు..


నాగారం : ఫణిగిరిలో..


తుంగతుర్తిలో..


ఆత్మకూర్ (ఎస్) : ఏనుబాములలో..


పెన్‌పహాడ్ : అనంతారంలో..

సాయిచంద్ మృతి కళారంగానికి తీరని లోటు


హైదరాబాద్‌లో సాయిచంద్ పార్థీవ దేహానికి నివాళులస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజని


నాగారం : వర్ధమానుకోటలో సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నూతనకల్ : కవి, గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతి కళారంగానికి తీరని లోటని రాష్ట్ర సాంస్కృతిక సారథి కళాకారుడు గంటా భిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సాయిచంద్ తన ఆటపాటల ద్వారా ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను తెలియజేసి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించారని కొనియాడారు.

తిరుమలగిరి : తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ పార్థీవ దేహాన్ని గురువారం తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనీరాజశేఖర్ సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలంగాణ సమాజం గొప్ప గాయకుడిని, నాయకుడిని కోల్పోయిందని అన్నారు.

అర్వపల్లి : కళాకారుడు, గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మృతి తెలంగాణప్రజలకు తీరని లోటని ఎంసీపీఐయూ డివిజన్ ఇన్‌చార్జ్, కళాకారుడు ఈదురు వీరపాపయ్య, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు గురువారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు.

మద్దిరాల : ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ త్రిపురనేని సాయిచంద్ గుండెపోటుతో మృతి చెందడంతో దళితరత్న అవార్డు గ్రహీత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు భాషపొంగు భాస్కర్ గురువారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బుక్కరాజు తిరుపతి, పత్తిపురం విజయ్, మెడబోయిన వెంకన్న, తిప్పర్తి సతీష్, పోరెల్ల విప్లవ్ కుమార్, కార్తీక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ పుట్ట సాయిచంద్ మృతి చెందడంతో మండల పరిధిలోని వర్ధమానుకోటలో గురువారం బీఆర్‌ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ సమాజం గొప్ప గాయకుడిని కోల్పోయిందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన పాటలతో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బోయిని లింగమల్లు, బండగొర్ల ఎల్లయ్య, పాముకుంట్ల ఎల్ల య్య, బొమ్మగాని నాగయ్య, కొమిరెల్లి, యుగేందర్, అనిల్, గంట మల్లేష్, సోమేష్, కృష్ణ, రాజు, నవీన్ పాల్గొన్నారు.

కవి సమ్మేళనంలో నాగారం ఎంపీఓకు సన్మానం

నాగారం : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, మానస ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో గురువారం మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కవి సమ్మేళనంలో నాగారం మండల పంచాయతీ అధికారి ధారి శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. సాహిత్య రంగంలో ఆయన అందించిన సేవలకు గానూ ఆయనను ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, డి.చక్రపాణి, మామిడి హరికృష్ణ, దైవజ్ఞశర్మ, రామచంద్రారావు, రఘుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నేడు పౌరహక్కుల దినోత్సవం

నడిగూడెం : వేణుగోపాలపురం ఎస్సీ కాలనీలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ టి.నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.